## ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి: సింగరేణి సీఎండీ బలరాం

**హైదరాబాద్:** వర్షాకాలంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సింగరేణి సీఎండీ బలరామ్ ఆదేశించారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. సింగరేణి పరిధిలోని ఏరియాల ప్రగతిపై సంబంధిత జీఎంలతో సీఎండీ సమీక్షించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాలపై చర్చించి జీఎంలకు అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు.


ప్రభాత సూర్య PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 6 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 60



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# చిన్నారుల రక్షణ అందరి విధి



- న్యాయమే కాదు.. తలెత్తుకుని జీవించే ప్రోత్సాహం ఇవ్వాలి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్
- చిన్నారులపై లైంగిక వేధింపుల నిందితుల్లో పరిచయస్తులే అధికం
- హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్
- బాలలపై లైంగిక వేధింపుల నిరోధంపై సదస్సు ప్రారంభం
- పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, న్యాయమూర్తులు, మంత్రులు

**సూర్య న్యూస్ హైదరాబాద్**

చిన్నారుల రక్షణ కొన్ని సంస్థల విధి మాత్రమే కాదని, దేశంలోని ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అని జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ (నల్సా) చైర్మన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. లైంగిక వేధింపులకు గురైన చిన్నారుల కోసం స్నేహపూర్వక కోర్టుల ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రంలో భరోసా కేంద్రాలు ఆ మేరకు తోడ్పాటునందిస్తున్నాయని ప్రశంసించారు. తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ న్యాయ సేవల అథారిటీ, యూనిసెఫ్ సంయుక్తంగా హైదరాబాద్‌ని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో 'వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్.. రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఆఫ్ సెక్సువల్ - మిగతా2లో




## దేశ రక్షణ మరింత బలోపేతం

- సిద్ధమవుతున్న 12 హైపర్‌సోనిక్ మిసైళ్లు.. అభివృద్ధి చేస్తున్న డీఆర్‌డీవో
- ఇప్పటికే విజయవంతంగా పరీక్షలు
- 2030 కల్లా మోహరించేలా చర్యలు
- దాడి చేసే మిసైళ్లతో పాటు రక్షణ వ్యవస్థ కూడా..
- స్క్రామ్‌జెట్ ఇంజిన్‌తో అగ్రదేశాల సరసన
- వేగంగా రూపొందుతున్న ఆయుధాలు



## బీఐఎస్ గుర్తింపు లేని హెల్మెట్లు వాడొద్దు

- ఐఎస్ఐ మార్క్ తప్పనిసరి
- ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్లకు కేంద్రం ఆదేశం
- నాణ్యతలేని హెల్మెట్లు ప్రమాదాల సమయంలోరక్షణ కల్పించలేకపోవటంతో ప్రాణనష్టం



## మళ్లీ ఏకమైన ఠాక్రే సోదరులు

- మరాఠీ విజయోత్సవ వేడుకల్లోవేదిక పంచుకున్న ఉద్ధవ్, రాజ్
- మహారాష్ట్రపై హిందీని రుద్దితే సహించబోమంటూ కేంద్రంపై తీవ్రస్వరం
- మేమిక్కడ మరాఠీ కోసం ఉన్నాం. మరాఠీ కోసమే కలిసి ఉంటాం.'
- 'మహా' రాజకీయాల్లో ఆసక్తికర మలుపు

## భారత సంతతి ప్రజలకు ఓసీఐ కార్డులు

- ఆరో తరం వరకు ఉదారంగా ఇస్తాం
- ట్రినిడాడ్, టుబాగో పర్యటనలో మోదీ
- ఐరాసలో భారత శాశ్వత సభ్యత్వానికి ఆ దేశం సంపూర్ణ మద్దతు

**సూర్య న్యూస్ పోర్ట్ ఆఫ్ స్పెయిన్**

ట్రినిడాడ్, టుబాగో దేశంలో నివసిస్తున్న భారత సంతతి ప్రజల్లో ఆరో తరం వారికి కూడా ప్రవాస భారతీయ పౌరసత్వ(ఓసీఐ) కార్డులు ఇవ్వనున్నట్లు ఆ దేశ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. ద్వీప దేశమైన ట్రినిడాడ్, టుబాగోలో 40 శాతం మంది భారత సంతతి వారే. అయితే వీరంతా బ్రిటీషు వారి పాలనా కాలంలో అక్కడికి వెళ్లారు. దీంతో ప్రస్తుతం వారి వద్ద ఎటువంటి భారతీయ గుర్తింపు కార్డులు లేవు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మోదీ ఈమేరకు ప్రకటించారు. కాగా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత శాశ్వత సభ్యత్వానికి ట్రినిడాడ్, - మిగతా3లో





## ధర్మయుద్ధం ప్రారంభిస్తున్నాం

- ప్రతి గ్యారంటీని అమలు చేసే వరకు అధర్మ ప్రభుత్వంపై పోరాడతాం
- సామాజిక న్యాయమంటే మోదీని, బీజేపీని తిట్టడం కాదు
- ఏడాదిన్నరలో ఏం చేశారో చెప్పకుండా చిల్లర మాటలు చెప్పారు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు
- ఆరు గ్యారంటీలు అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ

## మహిళా సాధికారతలో తెలంగాణ టాప్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 12 నుంచి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ
- ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు
- ఆర్టీసీలో ఎస్‌హెచ్‌జీలు నడిపే అద్దె బస్సులకు రూ.కోటి చెక్కు అందజేత



**సూర్య న్యూస్ హైదరాబాద్**

మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు వచ్చి చూస్తున్నాయన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా శనివారం ఆయన ప్రజాభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలసి స్వయం సహాయక సంఘాలకు రూ.కోటి చెక్కును అందించారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అద్దె ప్రాతిపదికన నిర్వహిస్తున్న బస్సులకు తొలినెల అద్దె కింద ఈ చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కార్యాచరణ అమలు - మిగతా2లో

# చిన్నారుల రక్షణ అందరి విధి

-మొదటిపేజీ తరువాయి

అబ్యూస్'(గొంతులేని వారి గొంతుక%-% చిన్నారులపై లైంగిక వేధింపులు%-% హక్కులు, రక్షణ) అనే అంశంపై రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నాయి. శనివారం ఈ సదస్సును జస్టిస్ సూర్యకాంత్ ప్రారంభించి మాట్లాడారు. 'పిల్లల భద్రత చట్టపరమైనదే కాదు.. అది ఒక నైతిక, జాతీయ బాధ్యత. లైంగిక వేధింపులకు గురైన బాలల కోసం రాష్ట్రంలో భరోసా కేంద్రాల ఏర్పాటు అభినందనీయం. చిన్నారులపై లైంగిక ఆకృత్యాల అంశం సమాజంలో పెను సమస్యగా మారింది. చాలా సందర్భాల్లో బాధితుల తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయకుండా మౌనంగా ఉంటున్నారు. దీనిని మార్చేందుకు అందరూ సహకారం అందించాలి. దేశ జనాభాలో 24% మంది 14 ఏళ్లలోపు వారే. ప్రతి ముగ్గురిలో ఒకరు 18 ఏళ్లలోపు వారే. మొత్తం చిన్నారులు 345 మిలియన్లు. ఈ సంఖ్య అనేక ఖండాల జనాభాను మించిపోయింది. ఇల్లు, పాఠశాల, పరిసరాల్లో పిల్లలపై వేధింపులు జరుగుతున్నాయి. ఇది సమష్టి వైఫల్యమే అవుతుంది. సదుద్దేశంతో కూడిన వ్యవస్థలు నేరస్థులను శిక్షించడంపై దృష్టి పెడతాయి. కానీ, గాయపడిన పిల్లల గొంతు మూగబోతోంది. దీనికి కొత్త యంత్రాంగం అవసరం. పోలీసులు, న్యాయవ్యవస్థ, పాఠశాలలు, పౌర సమాజంతో కూడిన ఏకీకృత పిల్లల రక్షణ వ్యవస్థ బలోపేతం కావాలి. ఇది కేవలం నైతిక బాధ్యత కాదు. రాజ్యాంగబద్ధమైన నిబద్ధత'అని జస్టిస్ సూర్యకాంత్ నొక్కి చెప్పారు.

**నిందితుల్లో చుట్టప్రక్కల వారే అధికం**

చిన్నారులపై పెరిగిపోతున్న హింసపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలపై లైంగిక వేధింపుల కేసుల నిందితుల్లో 98 శాతం మంది కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగు పొరుగువారే ఉంటున్నారని తెలిపారు. 'కొన్ని సందర్భాల్లో తప్పుడు వయసు రికార్డులు న్యాయాన్ని పక్కదారి పట్టించగలవు. పాఠశాలల్లో చేర్పించేటప్పుడే తల్లిదండ్రులు ఖచ్చితమైన వయసు నమోదు చేయించాలి. పోలీసుల నుంచి న్యాయవ్యవస్థ వరకు ప్రతి ఒక్కరూ ఖచ్చితత్వం, కరుణతో వ్యవహరించాలి'అని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'చిన్నారులు, మహిళలకు భద్రత కల్పించేందుకు తమ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని తెలిపారు. న్యాయం నేరారోపణకు సంబంధించినది మాత్రమే కాదని, వైద్యం, గౌరవంతో ముడిపడిన అంశమని పేర్కొన్నారు. అశ్లీలత, ఆన్‌లైన్ విశృంఖలాలు కొత్త ముప్పులుగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. 2016లో ప్రారంభమైన భరోసా కేంద్రాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని డీజీపీ డాక్టర్ జితేందర్ తెలిపారు. లైంగిక హింస నుంచి చిన్నారులు బయటపడేందుకు పారా మెడికల్ సాయాన్ని అందిస్తూ, వన్‌స్టాప్ సెంటర్లుగా సేవలందిస్తున్నాయని చెప్పారు. యూనిసెఫ్ ఇండియా ప్రతినిధి సింథియా మెక్‌కాఫ్రీ మాట్లాడుతూ.. 'దేశంలోని పిల్లలు గొంతులేని వారుకాదు. కానీ, వ్యవస్థలు వారిని నిశ్శబ్దంగా ఉండేలా చేశాయి. మనం వారి గొంతులను విస్తృతం చేయాలి'అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్‌రెడ్డి, పీపీ పల్లె నాగేశ్వర్‌రావు, పోలీస్ ఉన్నతాధికారులు, రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ సభ్యకార్యదర్శి పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన సాంకేతిక విభాగం సమావేశంలో జస్టిస్ మౌషుమి భట్టాచార్య, జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క ప్రసంగించారు.



# ధర్మయుద్ధం ప్రారంభిస్తున్నాం

హైదరాబాద్

రాష్ట్రంలో అధర్మ పాలన సాగుతోందని.. ఎన్నో హామీలతో మభ్యపెట్టి ఓట్లు దండుకున్న కాంగ్రెస్... ఇప్పుడు వాటిని అమలు చేయకుండా మోసగిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. ప్రజలను వంచించిన అధర్మ ప్రభుత్వంపై ధర్మ యుద్ధాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్‌రావు శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అప్పుల కుప్పలు..**

'బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను సర్వనాశనం చేశాయి. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చింది. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే రాష్ట్రం పరువును బజారుకీడ్చింది. అప్పులపాలైందంటూ ప్రపంచమంతటా ప్రచారం చేస్తోంది. హామీలు అమలు చేయాలని అడిగితే ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ ప్రజలను మోసగిస్తోంది. ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసినప్పుడు హామీలు ఎందుకివ్వాలి? కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తెలంగాణకు అన్నివిధాలా సాయం అందిస్తోంది. 11 ఏళ్లలో రూ. 12 లక్షల కోట్లు రాష్ట్రానికి ఇచ్చింది. అయినప్పటికీ కాంగ్రెస్ నేతలు రాష్ట్రానికి కేంద్రం ఏమీ ఇవ్వలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. కేంద్రం ఏమి ఇచ్చిందో లెక్కలతో సహా వివరాలున్నాయి. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధం'అని రాంచందర్‌రావు చెప్పారు.

**యూరియా కొరత పట్టదా?**

కాంగ్రెస్ పార్టీ ఎల్బీ స్టేడియంలో సామాజిక న్యాయ సదస్సు అంటూ బహిరంగ సభ పెట్టి ప్రధాని మోదీ, బీజేపీని తిట్టడాన్ని రాంచందర్‌రావు తప్పుబట్టారు. సామాజిక న్యాయమంటే మోదీని, బీజేపీని తిట్టడం కాదన్నారు. ఏడాదిన్నరలో ఏం చేశారో చెప్పకుండా చిల్లర మాటలు మాట్లాడారని మండిపడ్డారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని.. కేంద్రం దాదాపు 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపినా రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల, అధికార యంత్రాంగం చేతులెత్తేయడం వల్ల రైతులకు యూరియా అందడంలేదని విమర్శించారు.

**ఏఐసీసీ అంటే ఆలిండియా చీటింగ్ కమిటీ**

బీజేపీ ప్రజల కోసం పనిచేసే పార్టీ అని, కాంగ్రెస్ అధికారం కోసం, అవినీతి కోసం పనిచేసే పార్టీ అని రాంచందర్‌రావు ఆరోపించారు. ఏఐసీసీ అంటే ఆల్ ఇండియా చీటింగ్ కమిటీ అని ప్రజలు మాట్లాడుకుంటున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలను చూసిన ప్రజలు... ఈసారి బీజేపీకి అవాకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ ధర్మ యుద్ధం చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని ఆయన వ్యాఖ్యానించారు.

**సీఎంకు బహిరంగ లేఖ..**

ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి శనివారం బహిరంగ లేఖ రాసి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని అమలు చేయాలని.. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

# 'సిగాచి' భద్రత బాగానే ఉందట!

సంగారెడ్డి

పాశమైలారంలోని సిగాచి పరిశ్రమను కర్మాగారాల శాఖ అధికారులు చివరిసారిగా 2024 డిసెంబర్ 12న తనిఖీ చేసినట్టు ఆ శాఖ రికార్డులు చెబుతున్నాయి. వార్షిక తనిఖీల్లో భాగంగా జంబ్లింగ్ విధానంలో నిజామాబాద్ జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ జి.నెహ్రూతో ఈ పరిశ్రమను తనిఖీ చేయించారు. తాను నిర్వహించిన తనిఖీల్లో పరిశ్రమలో అన్ని భద్రత ప్రమాణాలు పాటించారని నెహ్రూ అప్పట్లో నివేదిక ఇచ్చారు. ఈ తనిఖీ జరిగి ఏడు నెలల్లోనే భారీస్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లేలా ప్రమాదం జరిగింది. అయితే తనిఖీలు తూతూ మంత్రంగానే చేశారా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్మికుల ఆరోగ్యానికి ముప్పు లేకుండా, పర్యావరణానికి విఘాతం లేకుండా ఈ పరిశ్రమ అన్ని నిబంధనలు పాటించిందంటూ ఉన్నతాధికారులకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు.

**జంబ్లింగ్ విధానంలో తనిఖీలు**

పరిశ్రమలు.. కార్మికుల భద్రత ప్రమాణాలు పాటిస్తున్నాయా లేదా? అనేదానిపై కర్మాగారాలశాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తారు. రియాక్టర్లు, బాయిలర్లు, డ్రయ్యర్లు.. ఇలా వివిధ విభాగాలను తనిఖీలు చేసి ప్రమాణాలు సరిగ్గా ఉన్నాయా? లేదా? చూస్తారు. పరిశ్రమల్లోని ఆయా విభాగాల వద్ద భద్రతపై థర్డ్ పార్టీ ప్రైవేట్ ఏజెన్సీలు తనిఖీ చేసి నివేదికలు ఇస్తాయి. కర్మాగారాల శాఖ అధికారులు ఈ నివేదికలను మాత్రమే చూసి వదిలేస్తుండటంతో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలు ఉన్నాయి.

**మెషినరీ కాలం చెల్లిందని చెప్పినా...**

సిగాచి పరిశ్రమ దుర్ఘటనపై భానూరు పీఎస్‌లో ఈనెల 2న కేసు నమోదైంది. పరిశ్రమలోని మెషినరీ కాలం చెల్లిపోయిందని, వెంటనే మార్చాలని, లేకపోతే భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందనే విషయాన్ని తన తండ్రి వెంకటజగన్ మోహన్ యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లానని, తనకు చెప్పారని సాయి యశ్వంత్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినా యాజమాన్యం పట్టించుకోలేదన్నారు.

**నేను తనిఖీ చేసినప్పుడు అన్నీ బాగా పనిచేశాయి**

సిగాచి పరిశ్రమను 2024 డిసెంబర్ నెలలో నేను తనిఖీ చేశారు. డ్రయ్యర్లు, రియాక్టర్, బాయిలర్లు, ఇతర యంత్ర పరికరాలు బాగానే పనిచేశాయని మా తనిఖీలో తేలింది. అందుకే ఎలాంటి అభ్యంతరాలు లేవని మా శాఖ ఉన్నతాధికారులకు అప్పట్లో నివేదిక ఇచ్చాను. ఈ ఫ్యాక్టరీలో మూడు షిఫ్టుల్లో ఉత్పత్తి జరుగుతోంది. నేను తనిఖీ చేసిన తర్వాత పరిస్థితులు మారి ప్రమాదానికి దారితీసి ఉండొచ్చు. మామూళ్లు తీసుకున్నారనే ఆరోపణలు అవాస్తవం. %-% జి.నెహ్రూ, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్

**40కి చేరిన 'సిగాచి' మరణాలు**

చికిత్స పొందుతున్న వారిలో మరొకరు మృతి పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగి దుర్ఘటనలో క్షతగాత్రులైన వారు ఒక్కొక్కరుగా రాలిపోతున్నారు. తీవ్రగాయాలై ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో శుక్రవారం కార్మికుడు భీంరావు మృతి చెందగా, శనివారం మరో కార్మికుడు మున్‌మున్‌చౌదరి మృత్యువాత పడ్డారు. దీంతో ఈ దుర్ఘటనలో మరణాల సంఖ్య 40కి చేరింది. ధ్రువ ఆస్పత్రిలో చేరిన 9 మంది క్షతగాత్రుల్లో ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా, మిగిలిన ఏడుగురిలో 40 నుంచి 80 శాతానికి పైగా కాలిన గాయాలైన ముగ్గురికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు.

**ఆ రెండు మృతదేహాలు ఎవరివి?**

పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రిలో రెండు ఫుల్ డెడ్‌బాడీలు ఉన్నాయి. ఈ మృతదేహాలు ఎవరివనేది తేలడం లేదు. అవి ఆయా కుటుంబసభ్యుల డీఎన్‌ఏలతో సరిపోవడం లేదు. దీంతో ఆయా కుటుంబాల్లోని ఇతర సభ్యుల రక్తం శాంపిల్స్ సేకరిస్తున్నారు. ఇప్పటికే ఇచ్చిన వారివి కాకుండా ఆ కుటుంబంలోని మరొకరి రక్తం శాంపిల్‌ను తీసుకొని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఈ నివేదికలు వచ్చాకే ఈ రెండు ఫుల్ డెడ్‌బాడీలను సంబంధిత కుటుంబాలకు అప్పగిస్తామని అధికారులు ప్రకటించారు. డీఎన్‌ఏ రిపోర్టులు వచ్చిన మూడు డెడ్‌బాడీలను శనివారం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**శిథిలాల కింద మరిన్ని శరీరభాగాలు లభ్యం**

శనివారం శిథిలాల కింద మరిన్ని శరీరభాగాలు లభించాయి. ఎముకలు, చేతివేళ్లు, ఇతర శరీరభాగాలు లభించడంతో వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఇప్పటికే 15 శరీరభాగాలు మార్చురీలో ఉన్నాయి. వీటి డీఎన్‌ఏ రిపోర్టులు వచ్చి నా, అవి శాంపిల్స్ ఇచ్చిన వారి కుటుంబాలకు సరిపోవడం లేదు.

**కొనసాగుతున్న రెస్క్యూ**

పేలుడు జరిగిన స్థలంలో ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా అధికారుల రెస్క్యూ ఆపరేషన్ శనివారం కూడా కొనసాగింది. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయ్యింది.

## మహిళా సాధికారతలో తెలంగాణ టాప్

-మొదటిపేజీ తరువాయి

చేస్తోందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, ఎస్‌హెచ్‌జీలకు వడ్డీ లేని రుణాలు, ప్రోత్సాహకాలను గాలికి వదిలేసిందన్నారు. తాజాగా ప్రజా ప్రభుత్వం మళ్లీ వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతిచోట క్యాంటీన్లు, పాఠశాలల మరమ్మతులు, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వివరించారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారని, అందులో భాగంగా మొదటి సంవత్సరం రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందించామన్నారు. ప్రతీ సంవత్సరం రూ.20 వేల కోట్లకు తగ్గకుండా ఎస్‌హెచ్‌జీలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నారు. ఈనెల 12 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజలందరి సమక్షంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్టు వివరించారు. కేవలం వడ్డీ లేని రుణాలే కాకుండా బ్యాంకు లింకేజ్, రుణబీమా, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు కల్పిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

**భట్టి సాయంతో మహిళకు కేన్సర్ చికిత్స**

డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఆమె భర్త

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో ఓ కుటుంబానికి ఊరట దక్కింది. ఏపీలోని ఏలూరుకు చెందిన రామకృష్ణ హైదరాబాద్‌లో మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా ఆయన భార్య కేన్సర్ లంప్‌తో బాధపడుతున్నట్టు గుర్తించి ఓ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించారు. కొంతకాలం చికిత్స అనంతరం వారు వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో పడ్డారు. ఈ సమయంలో గాంధీభవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందని తెలుసుకొని రామకృష్ణ కుమారుడు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలసి లిఖితపూర్వకంగా తన తల్లిదండ్రుల ఆవేదనను వివరించారు. దీనిపై చలించిన భట్టి వెంటనే రామకృష్ణ భార్యకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని తన సిబ్బందిని ఆదేశించారు. సహాయం ఎక్కడా ఆగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. భట్టి ఇచ్చిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌తో రామకృష్ణ తన భార్యకు 5 సార్లు కీమోథెరపీ చేయించగలిగారు. కీమో అనంతరం రామకృష్ణ భార్య కేన్సర్ మహమ్మారి నుంచి పూర్తిగా విముక్తి పొందినట్టు వైద్యులు పరీక్షల ద్వారా నిర్ధారించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాయంతో తన కుటుంబం నిలబడిందని రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన సచివాలయంలో భట్టిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఖర్గే ఈ స్థాయికి దిగజారుతారనుకోలేదు



హైదరాబాద్

'పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను వెనక్కు తీసుకునే అవకాశాన్ని మోదీ ప్రభుత్వం వదులుకుందంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. భారత్ అధీనంలో ఉండాల్సిన ఆ భాగం.. పాక్‌కు వెళ్లడం కాంగ్రెస్ పాపమే' అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భాజపా నాయకులపై శుక్రవారం సభలో ఖర్గే చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. "ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడు తన స్థాయి మరచి వ్యాఖ్యలు చేయడం సరికాదు. కాంగ్రెస్ వరుస వైఫల్యాలతో కట్టలు తెంచుకున్న అసహనంతో, తమ అధినాయకత్వాన్ని ఏమీ అనలేక, చేష్టలుడిగి భాజపాపై విరుచుకుపడుతున్నారు. 1948లో నెహ్రూ తప్పిదమే పీవోకే పుట్టుకకు కారణం. ఆ రోజు భారత సైన్యాన్ని పీవోకే నుంచి వెనక్కు ఎందుకు రప్పించారో చెప్పగలరా? మోదీ ప్రభుత్వం సైన్యానికి స్వేచ్ఛనిచ్చి ఉగ్రదాడులకు దీటుగా బదులిస్తే.. ఆపరేషన్ సిందూర్‌లో కూలిపోయిన యుద్ధ విమానాల లెక్క చెప్పండంటూ రాహుల్‌గాంధీ పాకిస్థాన్ భాషలో మాట్లాడారు. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంలోనూ భాజపా గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ విష ప్రచారం చేసింది. ఇప్పుడు తెలంగాణలో వైఫల్యాలను, అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు మళ్లీ అదే తరహా దుష్ప్రచారం చేస్తున్నారు" అని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు.

## చట్టాలు తెలియకుండా పనిచేస్తున్నారు

హైదరాబాద్

చట్టాలు తెలియకుండా అధికారులు పని చేస్తున్నారని హైకోర్టు వ్యాఖ్యానించింది. రెవెన్యూ చట్టాల గురించి నీటిపారుదలశాఖ అధికారులు కనీస అవగాహన పెంచుకోవాలని సూచించింది. శిఖం పట్టా భూములు, శిఖం సర్కారీ భూములు వేర్వేరని, శిఖం పట్టాదారులు పరిహారానికి అర్హులేనని హైకోర్టు తేల్చి చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టు కుడికాలువ 9వ ప్యాకేజీలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం మల్కపేట గ్రామ పెద్దచెరువు వద్ద పనులు చేపట్టరాదని, చెరువును నీటితో నింపకుండా ఆదేశాలివ్వాలంటూ ఆ గ్రామానికి చెందిన రైతులు వేర్వేరుగా రెండు పిటిషన్‌లు దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ పనుల వల్ల జీవనాధారమైన పంటలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. పట్టా భూములని, భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలంటూ మే 9న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ కాళేశ్వరం కుడి ప్రధాన కాలువ 12 కిలోమీటర్లు ఉంటుందని, దీనికింద సిరిసిల్ల, వేములవాడ, కోనారావుపేట మండలాల్లో 25,694 ఎకరాల ఆయకట్టు సాగవుతుందన్నారు. మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్తా, సుద్దాల, రామన్నపేట, మరుపాకల గుండా కుడి ప్రధాన కాలువ వెళుతుందని, ఇక్కడ రైతులు తరచూ పనులను అడ్డుకుంటున్నారన్నారు. మల్కపేట చెరువు (పెద్దచెరువు) కోనారావుపేట మండలం వరకు 9.200 కి.మీ. పూర్తయిందని, అక్కడి వరకు నీటిని వదులుతున్నట్లు తెలిపారు. మల్కపేట, నాగారం, సుద్దాల, మరుపాక చెరువులను నీటితో నింపడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి పంటలకు ఉపయోగపడుతుందన్నారు. పిటిషనర్ల భూములు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని, భూసేకరణ చట్టప్రకారం వీటికి పరిహారం చెల్లింపు ఉండదన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి భూ రెవెన్యూ చట్టంలో 1317 ఫసలి సెక్షన్ 24 కింద శిఖం సర్కారీ భూములు ప్రభుత్వానికే చెందుతాయన్నారు. ఇక్కడ రైతులకు శిఖం పట్టా భూములని, రెవెన్యూ రికార్డుల్లో కూడా పట్టా భూములుగా నమోదయ్యాయన్నారు.

# దేశ రక్షణ మరింత బలోపేతం

న్యూఢిల్లీ

అత్యాధునిక ఆయుధాలతో దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి భారత్ సిద్ధమవుతోంది. డీఆర్‌డీవో ఆధ్వర్యంలో వివిధ రకాల 12 హైపర్‌సోనిక్ మిసైళ్లు రెడీ అవుతున్నాయి. దాడి చేయడం, రక్షణ సామర్థ్యాలపై దృష్టి పెట్టడం లక్ష్యంగా ఈ హైపర్‌సోనిక్ మిసైల్ టెక్నాలజీని వేగంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్టు విష్ణులో ఈ మిసైళ్ల తయారీని ప్రధానంగా చేపట్టారు. వీటితో పాటు మరిన్ని అత్యాధునిక ఆయుధాలను కూడా అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో ఓ హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికిల్ (హెచ్‌జీవీ), హైపర్‌సోనిక్ క్రూజ్ మిసైల్స్, హైపర్‌సోనిక్ మిసైల్ డిఫెన్స్ సిస్టమ్స్ ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయడంలో ప్రధాన లక్ష్యం.. అత్యంత వేగవంతమైన దాడి సామర్థ్యాలలో స్వావలంభన సాధించడం, అలాగే ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానం వాడే శత్రువులను ఎదుర్కోవడానికి బలమైన రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయడం అని నిపుణులు చెబుతున్నారు.

2024 నవంబరులో డీఆర్‌డీవో తొలి హైపర్‌సోనిక్ మిసైల్ పరీక్షను నిర్వహించడం ఓ మైలురాయిగా అభివర్ణిస్తున్నారు. దేశీయ స్క్రామ్‌జెట్ ఇంజిన్ అభివృద్ధిలో ఇదో ఘన విజయంగా నిలిచింది. దీంతో స్క్రామ్‌జెట్ హైపర్‌సోనిక్ వ్యవస్థలను అభివృద్ధి చేసిన అమెరికా, రష్యా, చైనా సరసన భారత్ నిలిచింది. దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్రూయిజ్ మిసైల్ సామర్థ్యం ఉన్న శక్తిమంతమైన దేశాల్లో మనదేశం ఒకటిగా నిలిచింది. మాక్ 5 (ధ్వని కన్నా ఐదు రెట్లు వేగం) కన్నా ఎక్కువ వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న ఆయుధాలను హైపర్‌సోనిక్‌గా పేర్కొంటారు. ప్రస్తుతానికి ఇలాంటి హైస్పీడ్ క్రూయిజ్ మిసైళ్లను అడ్డుకునే రక్షణ వ్యవస్థ ఏదీ ప్రపంచంలో లేదు. అలాంటి అత్యాధునిక 12 హైపర్‌సోనిక్ ఆయుధాలను ఆర్మీ, నేవీ, వాయుసేన కోసం డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తోంది. దీనిలో మొట్టమొదటగా ఎక్స్‌టెండెడ్ ట్రాజెక్టరీ లాంగ్ రేంజ్ హైపర్‌సోనిక్ క్రూయిజ్ మిసైల్(ఈటీ-




ఎల్‌డీహెచ్‌సీఎం)ను ప్రాజెక్టు విష్ణులో భాగంగా రూపొందిస్తున్నారు. స్క్రామ్‌జెట్ ఇంజిన్‌తో మాక్ 8 స్పీడ్‌ను అందుకునేలా దీనికి రూపకల్పన చేశారు. 2,500 కిలోమీటర్ల వరకు ఉన్న పరిధిలోని లక్ష్యాలను ఇది ఛేదించగలదని చెబుతున్నారు. 2030 కల్లా దీనిని సాయుధ బలగాల అమ్ములపొదిలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక మరో ప్రధానమైన ఆయుధం హెచ్‌జీవీ. స్క్రామ్‌జెట్ ఇంజిన్‌తో రూపొందించిన ఈ మిసైల్‌ను నవంబరు 2024లో డీఆర్‌డీవో పరీక్షించింది. యుద్ధనౌకలపై దాడి చేసేందుకు రూపొందించిన ఈ మిసైల్ రేంజ్ 1,500 కిలోమీటర్లు. 2030 కల్లా దీనిని కూడా ప్రవేశపెట్టనున్నారు. ఇదే సమయంలో ప్రాజెక్టు కుశ కింద ప్రత్యేక హైపర్‌సోనిక్ రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి భారత్ కృషి చేస్తోంది. దాడి చేసే ఆయుధాలను రూపొందిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఈ రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి సంకల్పించారు. ఇక ఇండో-రష్యన్ బ్రహ్మోస్ క్రూయిజ్ మిసైల్‌కు హైపర్‌సోనిక్ వెర్షన్ బ్రహ్మోస్-2 అభివృద్ధిపై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. భూమిపై నుంచి 1500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపైకి మాక్ 7 నుంచి 8 వేగంతో దూసుకుపోయేలా దీన్ని డిజైన్ చేశారు.

**హైపర్‌సోనిక్ డ్రోన్లు కూడా..**

యుద్ధ విమానాలు, నౌకల నుంచి కూడా ప్రయోగించే హైపర్‌సోనిక్ మిసైళ్లను డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తోంది. జలాంతర్గాముల నుంచి ప్రయోగించే వర్షన్ కూడా ప్రతిపాదనలో ఉంది. అంతేకాకుండా హైపర్‌సోనిక్ డ్రోన్లు, డెకాయ్‌లు కూడా రూపొందిస్తోంది. 2030 కల్లా సమగ్ర హైపర్‌సోనిక్ మిసైల్ అభివృద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.

# మళ్లీ ఏకమైన ఠాక్రే సోదరులు

ముంబై

మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. 20 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఠాక్రే సోదరులు (సోదరుల కుమారులు) ఉద్ధవ్, రాజ్ తొలిసారి ఒకే వేదికను పంచుకున్నారు. మరాఠీ భాష అస్థిత్వం కోసం ఐక్యమవుతామని, ముంబై, మహారాష్ట్రలను చేజిక్కించుకుంటామని ఇరువురు నేతలూ ప్రతినబూనారు. ప్రాథమిక పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేసిన త్రిభాషా సూత్ర విధానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఈ సందర్భంగా శనివారం ముంబైలోని వర్లీలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం), మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన 'ఆవాజ్ మరాఠీచా' పేరిట విజయోత్సవ సభ నిర్వహించాయి. కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిన సభలో ఈ పార్టీల తరఫున ఉద్ధవ్, రాజ్ వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ కలయికపై వస్తున్న అనుమానాలను తొలగించేందుకు ఉద్ధవ్ ఠాక్రే ప్రయత్నించారు. "బృహత్ ముంబై కార్పొరేషన్ (బీఎమ్‌సీ) ఎన్నికల వరకైనా మేమిద్దరం కలిసి సాగుతామో లేదోనని అనేకమందికి అనుమానాలు ఉన్నాయి. మేమిక్కడ మరాఠీ కోసం ఉన్నాం. మరాఠీ కోసమే కలిసి ఉంటాం." అని తెలిపారు. మరో అడుగు ముందుకేస్తూ...ముంబై స్థానిక సంస్థల ఎన్నికలను, మహారాష్ట్రను కూడా మేం గెలుచుకుంటామని ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించారు. బీఎమ్‌సీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో లేక వచ్చే ఏడాది మొదట్లో జరగొచ్చునని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాలు కీలక మలుపు తిరగనున్నాయనే సంకేతం అందించాయి. రాజ్ ఠాక్రే కూడా సుమారుగా అదే సూచనను తన ప్రసంగంలో



చేశారు. "మా ఇద్దరిని బాలాసాహెబ్ కలపలేకపోయారు. కానీ, ఆ పని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ చేయగలిగారు" అని రాజ్ అనడంతో సభ నవ్వుల జల్లులతో నిండిపోయింది. 'కలిసి ఉండాలనుకుంటున్నాం కాబట్టే కలిశాం" అని వ్యాఖ్యానించారు. హిందీని రుద్దాలనే ప్రయత్నాన్ని ఎన్నటికీ సఫలం కానీయబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులపై రాజ్ ఠాకే తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. విచ్ఛిన్న రాజకీయాలు చేస్తూ, రాజకీయాలను వ్యాపారంగా మార్చివేశారంటూ ఆగ్రహించారు.

**అదొక ఏడుపుగొట్టు సభ : ఫడణవీస్**

ఠాక్రే సోదరులిద్దరు కలిసి.. విజయోత్సవ సభను కాకుండా, ఒక ఏడుపుగొట్టు సభను నిర్వహించారని మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఎద్దేవాచేశారు. బాలాసాహెబ్ కలపలేకపోయిన తామిద్దరిని దేవేంద్ర కలిపారన్న రాజ్ ఠాక్రే వ్యాఖ్యలపై స్పందిస్తూ... తనకు ఆ ఘనతను కట్టబెట్టినందుకు రాజ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వాన్ని కూలదోసి తిరిగి పదవిలోకి ఎలా రావాలన్న యావ తప్పించి వారిద్దరి సభలో మరాఠీ గురించి ఒక్క మాట కూడా వినిపించలేదన్నారు.

# ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు.. రాసి పెట్టుకోండి

**ఇంటర్నెట్ డెస్క్:** మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు.

**నవ భారత్‌కు ఆకాశమూ హద్దు కాదు**

అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు,





నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## బీఐఎస్ గుర్తింపు లేని హెల్మెట్లు వాడొద్దు

న్యూఢిల్లీ

దేశంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండటంతో వాహనదారుల భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం బీఐఎస్ గుర్తింపు గల ఐఎస్ఐ మార్క్ హెల్మెట్లు మాత్రమే వాడాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ స్పష్టంచేసింది. నాణ్యతలేని హెల్మెట్లు ప్రమాదాల సమయంలోరక్షణ కల్పించలేకపోవటంతో ప్రాణనష్టం పెరుగుతోందని తెలిపింది. దేశంలో ద్విచక్ర వాహనాల సంఖ్య ఇప్పటికే 21 కోట్లకు పైగా ఉంది. ఈ వాహనదారుల భద్రతకు నాణ్యమైన హెల్మెట్లు కీలకం. అందుకే 2021 నుంచే బీఐఎస్ ప్రమాణం ఐఎస్ 4151:2015 కింద ఐఎస్ఐ మార్క్ హెల్మెట్లు వాడటం తప్పనిసరి చేసింది. అయితే, రహదారుల పక్కన, స్థానిక మార్కెట్లలో నాణ్యత ప్రమాణాలు లేని హెల్మెట్లు అధికంగా విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**176 మందికే లైసెన్సులు**

హెల్మెట్ల నాణ్యత విషయంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీఐఎస్ 30కి పైగా సెర్చ్ అండ్ సీజ్ దాడులు నిర్వహించింది. ఒక్క ఢిల్లీ నగరంలోనే లైసెన్స్ లేకుండా నాణ్యత లేని హెల్మెట్లు తయారు చేస్తున్న 9 మంది తయారీదారుల నుంచి 2,500లకు పైగా హెల్మెట్లు స్వాధీనం చేసుకుంది. 17 రిటైల్, రోడ్‌సైడ్ దుకాణాల్లో సుమారు 500 నాణ్యత లేని హెల్మెట్లు సీజ్ చేశారు. ప్రస్తుతం దేశంలో 176 మంది తయారీదారులకు మాత్రమే బీఐఎస్ నుంచి హెల్మెట్ల తయారీకి లైసెన్స్ ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జిల్లాధికారులు, కలెక్టర్లు హెల్మెట్ల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి, నిబంధనలు అమలు చేయాలని కేంద్రం ఆదేశించింది. ఇప్పటికే చెన్నైలో 'మానక్ మిత్ర'వలంటీర్ల ద్వారా 'క్వాలిటీ కనెక్ట్'క్యాంపెయిన్ నిర్వహించి వినియోగదారులకు బీఐఎస్ గుర్తింపుపై ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారాన్ని దేశవ్యాప్తం చేయాలని కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## భారత సంతతి ప్రజలకు ఓసీఐ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

టుబాగో పూర్తి మద్దతు ప్రకటించింది. ఈమేరకు రెండు దేశాలు శనివారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ప్రధాని నరేంద్ర మోదీ.. ట్రినిడాడ్, టుబాగో ప్రధాని కమ్లా పెర్సాద్ బిసెస్సర్ మధ్య జరిగిన చర్చల్లో రెండు దేశాల మధ్య ఆరు అంశాలపై ఒప్పందాలు జరిగాయి. రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం, డిజిటల్ సాంకేతికత, ఏకీకృత చెల్లింపుల వంటి వాటిలో సహకరించుకోవాలని నిర్ణయించారు. ఆ దేశ మహిళా క్రికెటర్లకు భారత్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు మోదీ ప్రకటించారు. 2027-28 సంవత్సరానికి ఐరాస భద్రతా మండలిలో ట్రినిడాడ్, టుబాగో సభ్యత్వానికి, 2028-29 సంవత్సరానికి భారత సభ్యత్వానికి మద్దతు ఇవ్వాలని ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా నివారించాల్సిందేనని ఇరు దేశాలు నిర్ణయించాయని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఇండియా-కారికోమ్ భాగస్వామ్యం మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. కారిబ్బియన్ ప్రాంతంలోని 15 సభ్య దేశాలతో కూడినదే కారికోమ్. మోదీ తన పర్యటనలో ద్వీప దేశ అధ్యక్షురాలు క్రిస్టిన్ కార్లా కాంగలూను కూడా కలుసుకొన్నారు. కాగా మోదీ తన ఐదు దేశాల పర్యటనలో భాగంగా శుక్రవారం(స్థానిక కాలమానం ప్రకారం) అర్జెంటీనా చేరుకున్నారు. రెండు రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్నారు.

## చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దు

ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎమోషనల్ అయ్యారు. అక్కడి పార్లమెంట్‌కు హాజరైన మోదీ.. ఇరు దేశాల మధ్య అనుబంధం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ట్రినిడాడ్ అండ్ టొబాగోతో భారత్‌కు ఉన్న అనుబంధం, చారిత్రాత్మక సంబంధాల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రసంగం మధ్యలో స్పీకర్ చెయిర్ గురించి ప్రస్తావించారు మోదీ. దీన్ని చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దని.. ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనమని తెలిపారు. ప్రధాని ప్రస్తావనతో అసలు ఈ కుర్చీకి ఉన్న చరిత్ర ఏంటో కనుక్కునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. మరి.. చెయిర్ హిస్టరీ ఏంటో ఇప్పుడు చూద్దాం..

**ఇందిర హయాంలోనే..**

ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి లభించింది. దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ.. పార్లమెంట్‌లో స్పీకర్ కూర్చునేందుకు ఓ ప్రత్యేక కుర్చీని తయారు చేయించి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు గిఫ్ట్‌గా పంపించారు. ఫిబ్రవరి 8వ తేదీ, 1968న భారత హైకమిషనర్ మునీలాల్ ఈ కుర్చీని అక్కడి ప్రభుత్వానికి అందజేశారు. ఇరు దేశాల మధ్య బంధం మరింత బలపడేందుకు ఇది దోహదపడింది. అలాంటి కుర్చీని, ట్రినిడాడ్‌తో భారత్‌కు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ తాజాగా ఎమోషనల్ అయ్యారు మోదీ.

**180 ఏళ్ల కిందే..**

ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 180 ఏళ్ల కిందే భారతీయులు వచ్చారని ప్రధాని మోదీ తెలిపారు. సుదూర ప్రయాణాలు చేస్తూ, సముద్రాలు దాటి ఇండియన్స్ ఇక్కడికి చేరుకు న్నారని చెప్పుకొచ్చారు. కరీబియన్ నేలతో తమకు గట్టి అనుబంధం ఏర్పడిందని, ఇక్కడివారితో భారతీయులు చాలా బాగా కలసిపోయారని పేర్కొన్నారు. రాజకీయాల దగ్గర నుంచి కవిత్వం, క్రికెట్, వ్యాపారం వరకు.. ప్రతి విభాగంలో భారతీయులు భాగస్వాములు అవుతూ కీలకపాత్ర పోషిస్తున్నారని మెచ్చుకున్నారు మోదీ.

## మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది

**ఇంటర్నెట్ డెస్క్:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని..ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన మనసులోని మరో విషయాన్ని బయటపెట్టారు. జులై 6న తన 90వ పుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో.. ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. అందులోభాగంగా టిబెట్ బౌద్ధమత గురువు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేస్తూ మరో 30-40 ఏళ్లు జీవించాలని ఉందనే తన ఆకాంక్షను వ్యక్తంచేశారు. మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయన్నారు. బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గతంలోనూ దలైలామా తన ఆయుష్షు గురించి మాట్లాడుతూ..తాను 110 ఏళ్లు జీవిస్తానని ఓ కల వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని ఇటీవల టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..?అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొనే అధికారం ఎవరికీ లేదని చైనాను ఉద్దేశించి అన్నారు. కాగా.. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావిస్తోంది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని (పునర్జన్మ పొందిన బాలుడిని) ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

# సంగీత సరస్వతి బాల మురళీ

ప్రపంచ ప్రజల భాష సంగీతం. మనసును కదిలించేది, మనిషిలో చైతన్యాన్ని రగిలించేది సంగీతం. శిశుర్వేత్తి... పశు ర్వేత్తి... వేత్తిగాన రసఃఫణిః అని సంగీత ప్రాధాన్యత గురించి చెప్పారు. అవధు లెరుగనిది..ఎల్లలు ఒల్లనిది...భాషా భేదాలు లేనిది...ప్రాంతీయతలు తెలియనిది సంగీతం ఒక్కటే. కర్నాటక సంగీతం అనగానే వెంటనే స్ఫురణకు వచ్చే పేరు మంగళంపల్లి బాల మురళీకృష్ణ. సంగీతాన్ని ఔపోసన పట్టిన మహానుభావుడు బాలమురళి. కీర్తనలు, ఎంకి పాటలు, తత్వాలు, లలిత గీతాలు, భక్తి గీతాలు ఆయన పాడింది పాట, ఆలపించింది రాగం అన్నట్లుగా ఉంటుంది. వేలాది కాసెట్లు, రికార్డు విడుదల చేశారు. బాలమురళీ కేవలం గాయకులే కాదు, వాగ్గేయకారులు కూడా. 72 మేళకర్తల్లో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు ఆయన. లవంగి, త్రిశక్తి, మహతి లాంటి పెక్కు రాగాలు సృష్టించిన సంగీత సరస్వతి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. మంగళంపల్లి బాలము రళీకృష్ణ (జూలై 6, 1930 – నవంబర్ 22, 2016) కర్ణాటక సంగీత గాయకులు, వయొలిన్ విద్వాంసులు, వాగ్గేయ కారులు, సినీ సంగీత దర్శకులు, నటులు, గాయకులు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించు కున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేశారు. వయోలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించ గలిగేవారు. భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు సంగీతాన్ని అందించారు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకర గుప్తంలో పట్టాభిరామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణించడంతో అమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనా పాలనలో పెరిగారు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. కొచ్చర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేసి, మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి వద్ద చేరారు. తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య



పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన ప్రముఖ సంగీతకారుడు, వేణువు, వయోలిన్, వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్ గా శంకర గుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవారు. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయవాడలో తమ గురువు పారుపల్లి రామకృష్ణయ్య, ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధనోత్సవాల సందర్భంగా మొట్టమొదటి సారిగా కచేరి చేశారు. అదే కార్యక్రమంలో ఆయన గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ ఆయన పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచారు. తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగారు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతుడైన సంగీత ప్రియుడుండేవారు. ఆయన మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించారు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్దులను చేసే గాత్రం, బాణీ సమకూర్పులో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీత కారులతో కలిసి పని చేశారు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఆ తరహా కచేరీ మొట్ట మొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి, తర్వాత పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేశారు. ఈ కచేరీలు దేశంలో ప్రజాదరణ తీసుకు రావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించ డానికి దోహద పడ్డాయి. 1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మీ పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా ఆయన గాయకులుగా, సంగీత దర్శకులుగా చిత్రరంగానికి పరిచయమైనారు. తర్వాత ఆయన గాత్ర ధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు ఆయన చేత పాడించారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎస్. వి. రంగారావు హిరణ్య కశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో నారదుడిగా నటించారు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడారు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజ నేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమె నీ బాస ఓ మూగ మనసా, మేఘ సందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. హంసగీతిలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. 1976లో ఉత్తమ నేపథ్య గాయకుడిగా మంగళంపల్లి జాతీయ అవార్డు అందుకున్నారు. కన్నడ సినిమా మధ్వాచార్యకు అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, 1987లో ఉత్తమ సంగీత దర్శకుడిగాను జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. 2001లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సంగీతంలో విశిష్ట పురస్కారం అందుకున్నారు. కర్నాటక సంగీత కారులలో పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అన్న 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. జాతీయ పురస్కారాలతో పాటు ఎన్నో విశ్వ విద్యాలయాల నంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సినీ సంగీత దర్శకునిగా, సినీ గాయకునిగా జాతీయ అవార్డులు, సంగీత కళానిధి, గాన కౌస్తుభగాన, కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి, జ్ఞాన శిఖామణి, జ్ఞాన చక్రవర్తి, గాన పద్మం, నాథ జ్యోతి, సంగీత కళా సరస్వతి, నాథ మహర్షి, గంధర్వ గాన సామ్రాట్, జ్ఞాన సాగర తదితర లెక్కలేనన్ని బిరుదులు వరించాయి. ఆయన తన గాత్రంతోనే కాకుండా వయోలిన్, మృదంగంతోనూ ఖ్యాతి గడించారు. ఆయన అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశారు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడారు. అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 25వేలకు పైగా కచేరీలు ఇచ్చిన గొప్ప గాయకుడు మంగళపల్లి బాలమురళీ కృష్ణ.

# టీకాల అవిష్కరణకు ఆద్యుడు

టీకాల ఆవిష్కారానికి ఆద్యుడు లూయీ పాశ్చర్. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు. లూయీ పాశ్చర్ తయారు చేసిన ఏంటి రేబీస్ వాక్సిన్ని మొట్టమొదటి సారిగా 1885 జూలై 6న వాడారు. ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూలపురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుంటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్లు చేశాయి. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా "వ్యాక్సి నేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రిం చి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు. పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వాస్తవానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించారు. నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయీ పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం. లూయీ పాశ్చర్ (డిసెంబరు 27, 1822 %– % సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం (+వతీవ్ ్ౖరవశీతీఎ శీట ుఱంవ్ఝువ) వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు. పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులని అరికట్టే వాక్సీన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల





నుంచి కాపాడారు. పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారివి, స్నేహితులవి బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలను కొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, అయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు. పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిము లపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, నిల్వచేసే పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు. రేబీస్ అనేది వైరస్ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు. కోళ్లకు వచ్చే కలరా వంటి పారుదు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు. ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు. పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందాడు. రెండు సార్లు గుండె పోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమ పదించారు. లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన సెప్టెంబరు 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపుకుంటారు.

# ప్రజాస్వామ్యంలో చర్చలకు తావు లేదా?


ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశానికి ఒక గుర్తింపు, గౌరవం ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కావడంతో ప్రజల భాగస్వామ్యం ప్రతి దశలోను ఉంటుంది. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా ప్రతిపణాల సలహాలు, సూచనలు పరిగణనలోనికి తీసుకొని ప్రజలను కూడా కలుపుకొనిపోయే ప్రజాస్వామ్యబద్ధమైన పాలన, ఒక సామరస్య సుహృద్భావ వాతావరణంలో జరుగుతూ ఉంటుంది. ప్రజాస్వామ్యంలో చర్చలు కీలక పాత్ర వహిస్తాయి. దేశంలో ఈ మే నెల నాటికి మణిపూర్ మారణ హెూమానికి రెండేళ్లు నిండింది. కుకీ మెయితీ జాతుల మధ్య వైరంగా పరిణమించిన రిజర్వేషన్ల సమస్యను అటు రాష్ట ప్రభుత్వం ఇటు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకపోగా, దాదాపు 300 మంది మరణించినా చేష్టలుడిగిన ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహించాయి. చర్చలు జరిపే ప్రయత్నం ఏమాత్రం చేయలేదు. చివరికి ముఖ్యమంత్రి బైరాన్ సింగ్ తప్పుకుంటే రాష్ట్రపతి పాలన విధించారు. ప్రధాన మంత్రి మాత్రం ఏనాడు మణిపూర్ గురించి పార్లమెంటులో మాట్లాడడానికి ఇష్టపడ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పోరాటం చేస్తున్న జాతులతో చర్చలు జరపడానికి ఇష్టపడలేదు. సరిహద్దు దేశమైన పాకిస్తాన్ ఉగ్రవాదులు ఏప్రిల్ నెల చివరలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులను మతం (%ఱశీబతీఱర్ం తీవశ్రీఱస్త్రఱశీబం%) పేరుతో కాల్చి చంపారు. యావత్ ప్రపంచం ఉలిక్కిపడి పాక్ దుశ్చర్యను ఖండించింది. అందుకు భారత ప్రభుత్వం కూడా వెంటనే ప్రతిస్పందించి ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతీకారం తీర్చుకుంది. శత్రుదేశంపైన పైచేయిగా ఉండి కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనవసర జోక్యంతో భారత్ కాల్పుల విరమణ చేసింది. దానిపై అనేక విమర్శలు వచ్చినా మోడీ ప్రభుత్వం జవాబు చెప్పలేదు. పాకిస్తాన్‌ను మోకాళ్ళ మీద నిలబెడతామని గొప్పలు పోయింది. కానీ ఏమి సాధించారో చెప్పుకోలేకపోయింది. 27 మంది విలువైన ప్రాణాలు పోకుండా కాపాడుకోలేకపోవడం ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రమైన జమ్మూకశ్మీర్‌లో కచ్చితంగా భద్రతా బలగాల వైఫల్యమే. ప్రాణానికి ప్రాణం సమాధానం కాదు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను సాధించేవరకు విశ్రమించేది లేదన్న మోడీ హఠాత్తుగా కాల్పుల విరమణ ప్రకటించడం ఆశ్చర్యకరం. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ఘనతగా చెప్పుకుంటున్నాడు. కాల్పుల విరమణ ఎందుకు చేయవలసి వచ్చిందో మోడీ ప్రభుత్వం ఈనాటి వరకు చెప్పుకోలేకపోయింది. పార్లమెంటు సమావేశాలు జరపాలన్న డిమాండ్ కూడా తిరస్కరించింది. ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దండకారణ్యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే పనిలో భాగంగా అక్కడ ఉన్న మావోయిస్టులను అనేక మందిని ఎన్‌కౌంటర్ పేర కాల్చి చంపి వారికి మద్దతుగా ఉన్న అమాయక ఆదివాసీలను కూడా పొట్టన పెట్టుకుంది. నేడు మోడీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టుల జాడలేకుండా చేస్తామని కంకణం కట్టుకొని అనేక దఫాలుగా కాల్పులు జరుపుతూ మావోయిస్టులను ఏరివేస్తున్నది. ఈ సందర్భంగా మావోయిస్టులు ఒక శాంతి చర్చల ప్రతిపాదన చేయగా లటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం దానిని పరిగణించకుండా ఏకపక్షంగా అడవులలో కాల్పులు జరుపుతూనే ఉంది.ఒక రకంగా చెప్తే మావోయిస్టులు అస్త్ర సన్యాసం చేయగా కేంద్ర ప్రభుత్వమే ఒంటరిగా యుద్ధం చేస్తున్నట్లు ఉన్నది. ఈ యుద్ధం ఎవరి కోసం జరుగుతున్నదో సగటు భారతీయుడికి బోధపడడం లేదు. మావోయిస్టులను తుద ముట్టించిన బలగాలను కేంద్ర హెూం మంత్రి అభినందించడం విడ్డూరం.ఇది సిద్ధాంతం పైన యుద్ధమా లేక వ్యక్తులతోనా అనేది అర్థం కావడం లేదు. వేల కొద్ది మావోయిస్టులను మట్టుపెట్టారు. ప్రజాస్వామ్యంలో ఆయుధానికి తావు లేదు. హింసకు స్థానం లేదు.మావోయిస్టులకు ప్రజాస్వామ్యంపై చర్చ నమ్మకం ఉందా లేదా అనేది మరో చర్చ. కానీ ప్రజాస్వామిక ప్రభుత్వం చర్చలను ప్రతిపాదించకపోయినా కనీసం చర్చలకు అంగీకరిస్తే తన పెద్దరికాన్ని, ఔన్నత్యాన్ని నిలబెట్టుకునేది. దేశంలోనే వామపక్షాలు, మేధావులు ఈ చర్చలను స్వాగతిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం ససేమిరా అంటూ యుద్ధం చేయడం వెనుక దానికున్న ప్రయోజనాలు మనం ఆలోచించాలి. కేవలం అడవుల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడం కోసమే. అందుకు అడ్డుగా నిలుస్తున్న మావోయిస్టులపై కక్ష కట్టింది కేంద్ర ప్రభుత్వం. మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా రాజకీయ, సామాజిక కోణంలో ఆలోచించలేకపోవడమే ఇందుకు కారణం. కేంద్ర ప్రభుత్వమే చొరవ చూపి చర్చల ప్రక్రియకై తెరలేపితే దేశంలోని ప్రజలందరూ స్వాగతించేవారు, అభినందించేవారు. మావోయిస్టు రహిత దేశం, మావోయిస్టులు ఎక్కడున్నా ఏరివేస్తాం లాంటి ప్రకటనలు, నినాదాలు కాదు ప్రజలకు కావలసింది. ఇవేమీ వారి పొట్టనింపవు. ఆదివాసీల ఆకలి తీర్చవు. శాంతి చర్చల్లో మావోయిస్టు ఎజెండా చర్చించి కేంద్ర ప్రభుత్వం తన విధానాల ద్వారా ఏ రకంగా వాటిని అమలు పరుస్తున్నదో వివరించవచ్చు. వారిని ఒప్పించవచ్చు. ఇటు ప్రభుత్వం అయినా అటు మావోలైనా ప్రజలు ముఖ్యంగా ఆదివాసీల సంక్షేమం కోసమే పని చేస్తున్నప్పుడు సంఘర్షణకు తావులేదు. అందుకు ఒప్పుకోని ప్రభుత్వానికి ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నది స్పష్టం.లక్షల కోట్ల రూపాయలు విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే అనేది జగమెరిగిన సత్యం. అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలు నిరాశ్రయులవుతారు. భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంది. వేల మంది బలగాలను దింపి దండకారణ్యంపై నలువైపులా దాడి చేసి పిడికెడు మంది మావోయిస్టులకు స్థానం లేకుండా చేస్తున్నది. ఇందులో బలయ్యేది అమాయక ఆదివాసీలే. వారు దిక్కు తోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ తమ స్థావరాలను కాళీ చేయడం గమనార్హం. ఒకప్పుడు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన డాక్టర్ బిడి శర్మ వారి జీవితాల్లో ఎంతో మార్పు కోసం తాను ఎన్నో అవమానాల పాలయ్యాడు. భూస్వాముల నుండి, ప్రైవేట్ కంపెనీల నుండి అడవులను, వాటిలోని ఖనిజ సంపదను కాపాడడంలో సఫలమయ్యాడు.అదివాసులకు అనుకణం అండగా నిలిచాడు. కానీ రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు పాలక వర్గాల వైపు నేడు నిస్సహాయంగా చూస్తూ ఉంది. మొన్న నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నక్సలైట్లతో చర్చల ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. రాజ్య హింస, ప్రైవేటు హింస రెండు కూడా ప్రజాస్వామ్యంలో ఖండించదగినవే. మావోయిస్టులు ఏమీ దేశద్రోహులు కారు కదా! వారు కూడా ఈ దేశప్రజల కోసం పోరాడుతున్న వారే. వారితో సైద్ధాంతిక వైరుధ్యం సహజమే. వారి మార్గం ప్రభుత్వాలకు ఆమోదయోగ్యం కాకపోవచ్చు. విదేశాలతో సైతం చర్చలకు సిద్ధమవుతున్న మన దేశం, ఇక్కడే ఉండి, ఇక్కడ ప్రజల సంక్షేమం కోసం తాము ఎంచుకున్న మార్గంలో పోరాడి అలసిపోయి శాంతి చర్చలకు ప్రతిపాదించినా అందుకు మన ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖత వ్యక్తపరచకపోవడం ప్రజాస్వామ్య వాతావరణాన్ని ప్రశ్నిస్తున్నది. వారితో చర్చించి ఒప్పించి వారిని జనజీవన స్రవంతిలో భాగం చేసే అవకాశం ఈ చర్చల ద్వారా ప్రభుత్వానికి ఉంది. అందరినీ మట్టుబెట్టిన తర్వాత శాంతి ప్రక్రియకు అర్థం ఉండదేమో! లేదా ఈ శాంతి చర్చలకు లేదా కాల్పుల విరమణ కోసం కూడా ట్రంప్ మధ్యవర్తిత్వం అవసరమేమో! చర్చలతో ప్రభుత్వ ప్రతిష్ఠ ఇనుమడిస్తుంది. ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందన్న సత్యాన్ని మన పాలకులు ఏనాటికి గుర్తిస్తాడో? "నువ్వు చెప్పే విషయాన్ని నేను అంగీకరించకపోవచ్చు, కానీ అది చెప్పడానికి నీకు గల హక్కును నా ప్రాణమిచ్చి అయినా కాపాడుతాను' అన్న ఫ్రెంచ్ రచయిత వోల్టేర్ మాటలు మన దేశంలో నీటి మూటలేనా? పాలకులు ఆలోచించాలి.

## యువతే రాజకీయ భవిత!

# దేశాన్ని నడిపించే శక్తి





**యువతే కానీ పాలనలో మాత్రం కనిపించరెందుకు?**

**అనంతపూర్, జూలై 05( ప్రభాత సూర్య):** భారతదేశ జనాభాలో సుమారుగా 60 శాతం మంది యువతే, వాళ్లు ఈ ప్రపంచానికి తమ శక్తిని చాటుతున్నారు. ఐటీ రంగం, స్టార్టప్‌లు, పరిశోధన, అంతరిక్ష విజ్ఞానం, ఆర్మీ వంటి రంగాల్లో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కానీ ఇదే యువత రాజకీయాల్లో మాత్రం తీవ్రంగా వెనుకబడిపోతున్నారు ఇది కేవలం వ్యక్తిగత వెనుకడుగు కాదు, ప్రజాస్వామ్య పరంగా అత్యంత ఆందోళన కలిగించే పరిస్థితి.

వాళ్లు ఓటు వేస్తున్నారు, సోషల్ మీడియాలో రాజకీయం గురించి చురుగ్గా చర్చిస్తున్నారు. గ్రామాలలో రచ్చబండల దెగ్గర రాజకీయల గురించి రాజకీయ నాయకుల గురించి చర్చలు వాదనలు జరుపుతారు కానీ పాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టే యువత మాత్రం చాలా తక్కువగా ఉన్నారు.

ఇలా ఎందుకు జరుగుతోంది? దీని వెనుక ఉన్న కారణాలేంటి యువత రాజకీయాల పట్ల విముఖత ఎందుకు చూపుతుంది ?

రాజకీయాలపై అపహాస్యం, అసహ్యం:

"రాజకీయాలు మురికి కూపం", "చీకటి ప్రపంచం" అనే భావనలు యువతను వెనక్కి లాగుతున్నాయి.

వారసత్వ రాజకీయాలు %-% కొత్తవారికి అవకాశాలే లేవు:

చాలా పార్టీల్లో కుటుంబ వారసత్వాలే ఆధిపత్యం చూపుతున్నాయి. సామాన్య యువతకు అవకాశాలు లేకుండా పోయాయి

కులం, మతం, డబ్బుతో నడిచే ఎన్నికల పోటీలు :

నైపుణ్యం, నీతికి స్థానమే లేకుండా డబ్బు, కులతత్వమే నిర్ణాయకంగా మారిన రాజకీయ సమీకరణలు యువతలో భరోసా తగ్గిస్తున్నాయి.

విచ్చలవిడిగా ఓటు విక్రయాలు:

ఎన్నికల సమయంలో లిక్కర్, నగదు వంటి ప్రలోభాలకు ఓటర్లు లొంగిపోవడం, నిజాయితీ గల యువతకు నిరాశ కలిగిస్తోంది.

విద్యావ్యవస్థలో పౌరచైతన్యం లోపించడం:

పాఠశాల స్థాయిలోనే రాజకీయ అవగాహన, చట్టాలపై పరిజ్ఞానం కలిగించాల్సిన అవసరం ఉంది.

సోషల్ మీడియా యాక్టివిజం %-% కీబోర్డ్ పోరాటం మాత్రమే :

ప్రత్యక్ష రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకపోయినా, సోషల్ మీడియాలో ప్రశ్నించడానికి, ప్రచారానికి యువత పరిమితమవుతోంది.

కానీ యువత రాజకీయాలకు దూరంగా ఉండడం ప్రమాదకరం%ొ% ఎందుకంటే?

రేపటి భవిష్యత్తు అంతా యువతదే అలాంటి యువతకు ఎం కావలి వారి అభివృద్ధికి దిశా నిర్దేశం చేయాలంటే చదువుకున్న విచక్షణ విలువలతో కూడిన యువత తప్పకుండా రాజకీయాలలోకి రావాలి రాజ్యాధికారంలో వుండాలి

ఉపాధి, వ్యవసాయం, విద్య, టెక్నాలజీ వంటి అంశాలు యువతకు నిత్య సంబంధితమైనవి.

పాత తరం నాయకత్వం వేగం లేక, ప్రజల సమస్యల పట్ల అవగాహన లేక అభివృద్ధి దూరమవుతుంది

ప్రజలతో ప్రత్యక్ష సంబంధం, పారదర్శకత, టెక్నాలజీ వాడకాన్ని యువత బాగా నేర్చుకుంది.

అవినీతికి వ్యతిరేకంగా పోరాడే తత్వం, క్రియాశీలత యువతలో సహజంగా ఉంది.

నూతన పాలనా శైలి %-% ప్రజలకు చేరువైన, డిజిటల్ ఆధారిత పాలన అవసరం ఉంది. ఇది యువత చేతిలో సాధ్యమవుతుంది.

రాజకీయాల్లోకి రావడం యువతకు ఓ ఎంపిక కాదు %-% బాధ్యత!

రాజకీయాల్లో పాల్గొనడం యువత బాధ్యతగా భావించాలి. దేశ భవిష్యత్తు గురించి యువత ఆలోచించాలి అంటే %-% రాజకీయాలలో గళమెత్తాలి. శాసనసభలు, లోక్‌సభల్లో యువత శాతం చాలా తక్కువగా ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం. నిజానికి నేటి యువతే రేపటి నాయకులు. వాళ్లు మౌనంగా ఉంటే ఈ దేశ పాలనా విధానం మారదు.

యువతకు మార్గదర్శనం %-% ఎలా ముందుకు వెళ్లాలిబి ?

? ఓటును చక్కగా వినియోగించాలి %-% డబ్బు, కులం ఆధారంగా కాదు, అభ్యర్థి పనితీరు, నైతికత ఆధారంగా ఓటు వేయాలి

? గ్రామస్థాయిలో పాలనలో చురుకుగా పాల్గొనాలి %-% సర్పంచ్ స్థాయి నుంచే ప్రయాణం మొదలుపెట్టాలి

? విద్యార్థి సంఘాలు, యువజన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలి

?విమర్శకులు కాకుండా %-% పరిష్కారాలు చెప్పే నాయకులుగా ఎదగాలి

? ప్రలోభాలకు లొంగని ధైర్యం కలిగిన యువత కావాలి

? నైతిక విలువలు, ప్రజల పట్ల ప్రేమ కలిగిన యువత రాజకీయాల్లోకి రావాలి

భారత రాజకీయం %-% యువత చేతిలో భద్రమయ్యే మార్గం

అవినీతి, పాతకాలపు పాలనా పద్ధతుల నుండి విముక్తి కావాలంటే %-% యువత ముందుకు రావాల్సిందే. నేడు మన దేశం సాంకేతికంగా ముందడుగు వేస్తున్నా, పాలనా రంగంలో మాత్రం పాత పద్ధతులు కొనసాగుతూనే ఉన్నాయి. దీన్ని మార్చే శక్తి యువతలో ఉంది.

ప్రశ్నించే యువత కావాలి
పోరాడే యువత కావాలి
పాలించే యువత కావాలి

పౌరులుగా మాత్రమే కాక, నాయకులుగా ఎదగాలి. మార్పు కోసం ఎదురు చూసే స్థితి కాదు %-% మార్పును నడిపించే బాధ్యత తీసుకునే సమయం ఇది.

దేశాన్ని ప్రేమించడం అంటే దేశం పట్ల గౌరవం చూపడం మాత్రమే కాదు. దాని పాలనా తత్వాన్ని పునరావిష్కరించడం కూడా. దేశం మనదే అంటే దానిని నడిపించేదీ కూడా మనమే కావాలి. నూతన భారత నిర్మాణానికి యువతే కీలకం.

జి. అజయ్ కుమార్
సమాజిక విశ్లేషకులు

# రాష్ట్రాల్లో దళితులపై పెరిగిన దాడులు

**జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు**

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**




**తుర్కయంజాల్,జూలై 05,ప్రభాత సూర్య:** బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై క్రూర దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోతున్నాయని ఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపల్ మన్నెగూడ కాలనీలో కెవిపిఎస్ జిల్లా స్థాయి రెండవ రోజు సామాజిక శిక్షణ తరగతులు ప్రకాష్ కారత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ

ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాలో ఇద్దరు దళిత యువకులు ఆవు దూడలను తీసుకెళ్తుండగా గోరక్షక దళాల ముసుగులో ఆర్ఎస్ఎస్ మతోన్మాదగో గుండాలు అమానవీయ చర్యలకు ఒడిగట్టారని అన్నారు.అరగుండు కొట్టించి బలవంతంగా మురుగునీటిలో ముంచి మోకాళ్లపై ఊరిలో నడిపించడం గడ్డి తినిపించడం వంటి చిత్రహింసల పాలు చేశారని చెప్పారు. గోరక్షక దళాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నాయని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నాయని,గోరక్షక దళాలను తక్షణమే నిషేధించాలన్నారు.ఆ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోరక్షక దళాలు ఆర్ఎస్ఎస్ ప్రోత్సలంతోనే ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని అన్నారు. 78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత మధ్యయుగాల కాలంనాటి శిక్షలను ఇంకా ఈ దేశం భరించాలా? అని ప్రశ్నించారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న ఈ అమానవీయ సంఘటనలను అందరూ ఐక్యంగా ఖండించాలన్నారు. కార్మికుల కర్షకుల హక్కులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ సామెల్, మస్కు ప్రకాష్ కరత్, ప్రముఖ లాయర్ అరుణ్ కుమార్,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎం ఆనంద్,డి పెద్దయ్య, జిల్లా నాయకులు వీరేశం,బాబు,జయ, ఆశీర్వాదం,యాదగిరి,లక్ష్మయ్య, యాదయ్య,నవీన్ గౌడ్,జి మహేష్,స్కైలాబ్,తదితరులు పాల్గొన్నారు.


## సింగిల్ విండో కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం



**చౌటుప్పల్.జులై 05.(ప్రభాత సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సహకార పథకావిష్కరణ గావించి సంఘ సభ్యులకు, రైతులకు సహకార దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో సహకార సంఘాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, సంఘ సభ్యులు పి వెంకట్ రెడ్డి, సిహెచ్ శివకృష్ణ, బద్దం శ్రీనివాస్ రెడ్డి, తూర్పునూరి నరసింహ, కార్యదర్శి వై రమేష్, కార్యాలయ సిబ్బంది వినోద్, మహిపాల్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి ప్రత్యేక పూజలు చేసిన

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్**



**రాజపేట, జూలై 05( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా

రాజపేట మండల కేంద్రం లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వేద బ్రాహ్మణుడు శ్రీ చలివేదుల రామకృష్ణ శర్మ కేసీఆర్ పేరు మీద అర్చనలు గోత్రనామాలు పూజలు చేయడం జరిగింది.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి 2028లో తిరిగి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా కేసీఆర్ నాయకత్వంలో ముందుకు తీసుకపోవాలని మండల నాయకులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరడం జరిగింది.. వారు నిండు ఆయురారోగ్యాలు తో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడాలని మనస్ఫూర్తిగా వేడుకోవడం జరిగినది ఈ పూజ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరీ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జశ్వంత్, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, పాముకుంట అధ్యక్షుల మొలుగు సోమలింగం, పిఎసిఎస్ డైరెక్టర్ జన్నపల్లి ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల యువ నాయకుడు సగ్గు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



**చౌటుప్పల్.జూలై 5. (ప్రభాత సూర్య)** కేంద్ర ప్రభుత్వ ప్రజా ,కార్మిక,విధానాలకు వ్యతిరేకంగా జులై 9న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండి పాషా కోరారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కందాల రంగారెడ్డి స్మారక భవనం నుండి చౌటుప్పల వివిధ ప్రజా సంఘాల నాయకులు బైక్ ర్యాలీ ద్వారా సమ్మెను జయప్రదం చేయలని నినదిస్తూ బైక్ ర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం పార్టీ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి 1991 తర్వాత దేశంలో అమలు జరిపి నూతన ఆర్థిక విధానాలు ప్రవేశ పెడుతున్నాయన్నారు. అందుకని జులై 9న జరిగే సమ్మె ద్వారా ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, గోపగోని లక్ష్మణ్,దండ అరుణ్ కుమార్,ఆకుల ధర్మయ్య,బత్తుల దాసు, మాంద్ర శ్రీను,సప్పిడి శ్రీనివాసరెడ్డి,బాతరాజు దశరథ,బొడ్డు అంజిరెడ్డి, జొన్న కంటి దేవయ్య, భోజనం యాదయ్య, నేరడి మహేష్, బాబండ్లపల్లి స్వామి, పెంటయ్య, పాపయ్య, మంగమ్మ,మాంద్ర కోటయ్య, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ట్రినిటీ పాఠశాలలో గ్రీన్ డే సంబరాలు




**చౌటుప్పల్.జూలై 5. (ప్రభాత సూర్య)** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో శనివారం ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో కిడ్స్ జోన్ లో గ్రీన్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రకరకాల పచ్చటి తాజా కూరగాయలను పరిచయం చేసి వాటి ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ... ఇటువంటి కార్యక్రమాలను పాఠశాలలలో నిర్వహించి విద్యార్థులకు తెలపడం వలన వాటి ప్రాముఖ్యతను విలువను విద్యార్థులు తెలుసుకోగలుగుతారని తెలిపారు. ప్రకృతిలో గ్రీన్ కలర్స్ ఆవశ్యకత తెలుపుతూ చెట్లని నాటాలని వాటి సంరక్షించాలని పిల్లలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు,ఉపాధ్యాయులు లోవ కుమారి, భార్గవి, సుమలత, స్వరూప, పూజా రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధోభీఘాట్ కూల్చిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్




**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**
**రజకులపై దాడులు , ఆస్తులపై కన్నేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**మేడ్చల్, జూలై 05( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న నాటి నుంచి రజకులపై దాడులు ,ధోభీఘాట్ల ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ బాలాజీ నగర్ లో ఉన్న ధోభీఘాట్ ను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ ధ్వంసమైన ధోభీఘాట్ కు శనివారం చేరుకొని పరిశీలించిన తర్వాత స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు .సాంబరాజ్ కుమార్ మాట్లాడుతూ బాలాజీ నగర్ భూముల రేట్లు కోట్లలో పెరుగుతున్నందుకు కొందరి కన్ను రజకులు కులవృత్తి చేసుకునే ధోభీఘాట్ పై పడి బెదిరించి భయపెట్టి వినకపోతే దాడులవరకు దిగుతున్న సంఘటనలు రాష్ట్రంలో చ్చాలానే ఉన్నాయి. కానీ బాలాజీ నగర్ ధోభీఘాట్ విషయంలో పునరావృతం కాకుండా అధికారులు పోలీసులు ధోభీఘాట్ ధ్వంసం చేసిన వారిపై ఉక్కుపాదం మోపి కఠినంగా శిక్షించాలని సాంబరాజు కుమార్ అధికారులను కోరారు. బాలాజీ నగర్ ధోభీఘాట్లో పని చేసుకునే రజక కులవృత్తిదారులకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ అధ్యక్షులు పొలస సాయికుమార్ , కాప్రా ఉపాధ్యక్షులు చీమల కొండూరు యాదగిరి ,యాదగిరి చింతల కృష్ణ మైలారం జనార్ధన్,గౌరవ అధ్యక్షులు కాసర్ల రాములు, అధ్యక్షులు రాగల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మంకయ్య, కోశాధికారి కే కనకయ్య, సంఘ సభ్యులు వైకుంఠం సామి ,యాదగిరి, భారతమ్మ ,రేణుక, పద్మ, లక్ష్మి, రాములు ,కనకయ్య, బాలమణి ,సతీష్ , భారతమ్మ తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ రాష్ట్ర దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బడే సాహెబ్

**ఖమ్మం(సూర్య ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ఎన్నికైనారు. ఖమ్మం లో దూదేకుల సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుత ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఉన్న షేక్ బడే సాహెబ్ ను కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. దూదేకుల సంఘం బలోపేతంలో దివంగత మహానేత ఫకీర్ సాహెబ్ సేవలు గాలిబ్ సాహెబ్ సేవలు మరువలేనివని వారి ఆశయ సాధనకు అనుగుణంగా బడే సాహెబ్ పనిచేయాలని సభాధ్యక్షులుగా వ్యవహరించిన షేక్ సలీం కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూదేకుల సంఘ ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా (గోపాలపురం) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ (కైకొండాయిగూడెం) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉద్దండు సయ్యద్ జిల్లా నాయకులు అన్వర్ పాషా షేక్ సుల్తాన్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో దూదేకుల కులస్తులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హైదరాబాద్ మరియు ఖమ్మం లో దూదేకుల సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.



### నీటి సమస్య తీర్చాలని వినతిపత్రం అందజేత



**చౌటుప్పల్.జులై 5. (ప్రభాత సూర్య)** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రత్న నగర్ కాలనీలో నెలకొన్న నీటి సమస్య తీర్చాలని కోరుతూ రత్న నగర్ కాలనీవాసులు శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రత్న నగర్ కాలనీలో దాదాపు 400 ఇల్లు ఉన్నాయని, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నుండి జూన్ వరకు తీవ్ర నీటి సమస్య ఏర్పడుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ వారు ప్రతి ఇంటికి ట్రాక్టర్ల ద్వారా వారానికి రెండు,మూడు సార్లు కేవలం మూడు నిమిషాలు చొప్పున నీరు పోసి గొంతు తడుపుతున్నారని తెలిపారు. దీంతో నీటి సమస్య తీరక ప్రజలు ట్రాక్టర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయవలసి వస్తుందని,ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. మిషన్ భగీరథ వారు పైపు లైన్ వేసి ట్రయల్ రన్ చేసి నీటి సరఫరాను మరిచారని తెలిపారు. ప్రతి గృహదారులు తప్పకుండా ఇంటి పన్నులు చెల్లిస్తున్నా పాలకవర్గం మాత్రం నీటి సమస్యను తీర్చ లేక పోయిందని, కాబట్టి రత్నానగర్లో నెలకొన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన వినతిపత్రంలో కాలనీవాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం యాదయ్య, కే శ్రీనివాసులు, ఏ నాగరాజు, సుదర్శన్ ,పి మల్లీశ్వరి, రజియా బేగం, బి భాస్కర్, సిహెచ్ శివ, సత్తయ్య, జంగయ్య, ఎం రూప, సుధాకర్, జ్యోతి,వసంత రెడ్డి, రత్న నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత




**చౌటుప్పల్.జులై 05. (ప్రభాత సూర్య )**
యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రం లక్కారం గ్రామ పరిధిలో గల జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి చౌటుప్పల్ పోలీసులకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ వైపు వెళుతున్న ఏపీ 39యూటి 9568 నెంబర్ గల వాహనాన్ని ఆపి పోలీసులు తనిఖీ చేయగా అందులో మొత్తం 11 పశువులను ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. వల్లూరు గ్రామం, తుని మండలం, కాకినాడ జిల్లాకు చెందిన వాహన డ్రైవర్ ఈసారపు శ్రీను (25)ను అదుపులోకి తీసుకొని విచారింపగా గునుపూడి గ్రామం, నక్కపల్లి మండలం, అనకాపల్లి జిల్లాకు చెందిన కొరందాసు బాబ్జి సూచనల మేరకు కోదాడ సంత నుండి హైదరాబాద్ కు పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు డ్రైవర్ తెలిపినట్లు పోలీసులు తెలిపారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని, పశువుల అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు.

### బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సును విజయవంతం చేయాలి




**చౌటుప్పల్,జులై 5. (ప్రభాత సూర్య ):** మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు ను జులై 6, ఆదివారం ఉదయం 10 గంటలకు, 135 గ్రామాలు, 37 అసెంబ్లీల నుండి 540 మందితో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోద మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. ఈ సదస్సును నాగోల్ లోని, మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయం లో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమనికి, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో జూన్ 15న, మాస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ యువకులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోద మల్లికార్జున్ గౌడ్ తెలిపారు.

### ఎమ్మెల్యే చొరవతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**ప్రభాత సూర్య మర్రిగూడ**
మర్రిగూడ మండలంలో రామ్ రెడ్డి పల్లి, తానేదారుపల్లి, సరంపేట తండ లో రైతులకు తీవ్ర లో వోల్టేజ్ సమస్యతో మూడు గ్రామాల రైతులు స్థానిక ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అదనపు నిధులను మంజూరు చేశారు ఈ మేరకు మూడు సింగిల్ ఫేస్ 25 కెవి ట్రాన్స్ఫార్మర్లను శనివారం రోజున బిగించారు విద్యుత్ సమస్య తీర్చిన ఎమ్మెల్యే కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ వంశీకృష్ణ లైన్మెన్ వెంకన్న, రవీందర్ నాయక్, బలరాం, జగన్మోహన్ రావు రైతులు పాల్గొన్నారుజ

### హొటళ్లు,బేకరీ,చికెన్ షాపుల యజమానులు పరిశుభ్రతను పాటించాలి

**తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి**



**తుర్కయంజాల్,జూలై 05, ప్రభాత సూర్య:** హొటళ్లు,బేకరీ,చికెన్ షాపుల యజమానులు పరిశుభ్రతను పాటించాలని లేని యెడల జరిమానా విధిస్తామని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధిలోని హొటళ్లు,బేకరీ,చికెన్ షాపులలో మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనీఖీలు నిర్వహించి పలువురికి జరిమానాలు విధించారు. ఈ సందర్భముగా మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి మట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని హొటళ్లు, బేకరీ,చికెన్ షాపులలో పరిశుభ్రతను పాటించాలని లేని యెడల జరిమానా తప్పదని హెచ్చరించారు. అదే విధంగా ప్లాస్టిక్ కవర్‌లను సైతం వినియోగించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారి వినయ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సురేష్, జవాన్లు సుధాకర్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడునీ కలిసిన బీజేపీ నేతలు పురుషోత్తం, రమేష్



**తుర్కయంజాల్,జూలై 05, ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన ఎం రామచంద్రరావుని శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం,బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగల్ల రమేష్,రాష్ట్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 05( ప్రభాత సూర్య):** ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఇండ్ల పట్టా పంపిణీ లో ప్రభుత్వ అధికారులు చేయకుండా అధికార పార్టీ నాయకులు చేతికి ఎలా వెళ్తాయని మండిపడ్డారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమనబోయిన లింగస్వామి, వలిగొండ యాదయ్య, కొప్పు రామకృష్ణ, మందుగుల సాయి, చిలివేరు శేఖర్,గుండమల్ల రమేష్,కిరణ్ పాల్గొన్నారు

### ఖమ్మం జిల్లా చిమ్మపూడి గ్రామం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామాలు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామా చేసినారు. 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వాళ్లకి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో న్యాయం చేయలేక పోతున్నామన్న భావనతో రాజీనామా చేసి చిమ్మపూడి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జోన బోయిన పాపయ్య కి రాజీనామా పత్రాన్ని అందించారు. కొత్తగా వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ వాళ్ళకి అన్యాయం జరిగింది మొత్తం టిఆర్ఎస్ వాళ్ళకి ఇచ్చినారని అధికారులు ఇందిరమ్మ కమిటీ కి సంబంధం లేకుండా వాళ్ళ సొంతంగా పేర్లు ఇచ్చినారు దాని ద్వారా గ్రామంలో పక్కా కాంగ్రెస్ వాళ్లకి న్యాయం చేయలేక పోయామని రాజీనామాలు సమర్పించారు. ఈ రాజీనామా చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులలో షేక్ రహీం పాషా పరిమిశెట్టి నరేష్ లింగాల వెంకటరెడ్డి కన్నం నరేష్ షేక్ మీరాంబీ లు ఉన్నారు.



## హీరో సుహాస్ 'ఓ భామ అయ్యో రామ' ట్రైలర్ విడుదల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శనివారం విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే.. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, హీరో, హీరోయిన్స్ ఎనర్జీ, ఇలా ఈతరం ప్రేక్షకులతో పాటు అన్ని వర్గాల వారిని అలరించే ఫుల్ ప్యాకేజీగా ఈ చిత్రాన్ని రూపొందించారని అర్థమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ " ట్రైలర్ విడుదలైన కొద్ది సమయంలోనే మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ చూసిన వారు ఈచిత్రం షూర్ షాట్ విజయం అంటుంటే ఆనందంగా ఉంది. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రత సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతినిస్తుంది. జూలై 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఓ క్వాలిటీ సినిమాను ప్రేక్షకులకు ఇవ్వడానికి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత హరీష్ ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించాడు. ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు. రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. మణికందన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్నిసమాకూరుస్తున్నాడు. బ్రహ్మ కదలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు

## మళ్లీ వాయిదా పడిన అనుష్క 'ఘాటీ'.. ప్రకటించిన మేకర్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' మరోసారి వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సినిమా అనేది ఒక జీవనది లాంటిది. కొన్నిసార్లు ఉరకలు వేస్తుంది.. కొన్నిసార్లు లోతు పెంచుకోవడం కోసం ఆగుతుంది. ఘాటీ కేవలం ఒక సినిమా కాదు. అది పర్వతల ప్రతిధ్వనులు, అడవి గాలి, ప్రకృతి నుంచి చెక్కబడిన అద్భుతమైన కథ. ఈ సినిమాలోని ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా మారడం కోసం, సినిమాను వాయిదా వేయాలని మేము నిర్ణయించుకున్నాము. సినిమాపై మీకున్న ప్రేమకు, మీ సహనానికి మా కృతజ్ఞతలు. అవుట్‌పుట్ అత్యుత్తమంగా వచ్చిన తర్వాతే సినిమాను విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటిస్తున్నాము అంటూ టీమ్ ప్రకటించింది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది.





## శేఖర్ కమ్ముల ఫిమేల్ ఓరియంటెడ్ మూవీ..

# పవర్‌ఫుల్ పాత్రలో సమంత!


"శేఖర్ కమ్ములతో సినిమా చేయాలని ఉంది. హీరోయిన్లకు ఆయన మంచి పాత్రలు రాస్తారు" అన్నట్లుగా ఓ సందర్భంలో సమంత పేర్కొన్నారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైనట్లు తెలుస్తోంది. ఇటీవల నాగార్జున-ధనుష్‌లతో 'కుబేర' వంటి హిట్ మూవీ ఇచ్చిన శేఖర్ కమ్ముల తదుపరి ఒక ఫిమేల్ ఓరియంటెడ్ సినిమా చేయాలనుకుంటున్నారని సమాచారం. ఈ చిత్రంలో సమంత కథానాయికగా నటిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఒక బలమైన అంశం చుట్టూ తిరిగే ఈ చిత్రంలో కథానాయిక పాత్ర చాలా వపర్‌ఫుల్‌గా ఉంటుందట. ఇదిలా ఉంటే నాని హీరోగా శేఖర్ కమ్ముల ఓ సినిమా చేయనున్నారనే వార్త వచ్చిన విషయం తెలిసిందే. "ఈ సినిమాకి సంబంధించిన చర్చ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. పూర్తి స్క్రిప్ట్ రెడీ అయ్యాక ఈ సినిమా గురించిన వివరాలను షేర్ చేస్తాను" అని ఆ మధ్య శేఖర్ కమ్ముల స్పష్టం చేశారు. ఈలోపు సమంతతో ఆయన సినిమా చేయనున్నారనే వార్త తెరపైకి వచ్చింది. మరి... శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నెక్స్ట్ రానున్న సినిమా ఏంటి? అది హీరో ఓరియంటెడ్ మూవీనా? లేక హీరోయిన్ ఓరియంటెడా? ఎవరు నటిస్తారు? అనేది తెలియాలంటే కొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

## నా పెళ్లి గురించి మీకెందుకు: రెజీనా



ఈ తరం అమ్మాయిలు పెళ్లి కంటే కెరీర్‌పైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారన్నది కాదనలేని విషయం. ఇంతకు ముందు 16, 18 ఏళ్లకే అమ్మాయిలను పెళ్లీడుకొచ్చారనే వారు. ఇప్పుడు అంతా మారిపోయింది. 21 ఏళ్లు దాటిన తరువాతనే పెళ్లిపై ఆసక్తి చూపుతున్నారు. అయితే సినిమా రంగంలో అయితే 35 దాటిపోతోంది. చాలా మంది హీరోయిన్లు మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌గానే ఉంటున్నారు. అలాంటి వారిలో నటి రెజీనా ఒకరు. ఈమె బహుభాషా నటి. తమిళం, తెలుగు, కన్నడం భాషల్లో కథానాయకిగా నటించి పాపులర్ అయ్యారు. ముఖ్యంగా తమిళంలో 2005లో విడుదలైన కండనాళ్ మొదల్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత నటించిన అసుర చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టినా, శివకార్తికేయన్‌కు జంటగా నటించిన కేడీబిల్లా కిల్లాడి రంగా చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఆ తరువాత తెలుగు, కన్నడం భాషల్లోనూ పలు విజయవంతమైన చిత్రాల్లో నటించారు. అయితే కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదనే చెప్పాలి. దీంతో ప్రత్యేక పాటల్లో నటించడంతోపాటు ప్రతినాయకి పాత్రల్లో నటించడానికి సై అన్నారు. అదే సమయంలో వెబ్ సిరీస్‌లోనూ నటించడం ప్రారంభించారు. ఇలా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న రెజీనా చాలా బోల్డ్ నటి అనే ముద్ర వేసుకున్నారు. అందాలారబోతకు నో చెప్పని ఈ భామ వయసు 34 ఏళ్లు. ఈమె తమిళంలో చివరిగా నటించిన చిత్రం విడాముయర్చి. అందులో నెగిటివ్ పాత్రలో నటించారు. కాగా ఇటీవల ఒక భేటీలో 34 ఏళ్లు వచ్చాయి. పెళ్లెప్పుడు చేసుకుంటారన్న ప్రశ్నకు ముక్కు సూటిగా బదులిచ్చిన రెజీనా పెళ్లెప్పుడు చేసుకుంటావని తన తల్లే అడగదని, మీరెందుకు అడుగుతున్నారు? మీకెందుకు అంత అక్కర అని చెప్పింది. అంతే కాకుండా తనతో ఎవరైనా సంబంధం పెట్టుకుంటే వారికే కష్టం అనీ, అందుకే ఫ్రెండ్‌షిపే బెటర్ ఈజీగా ఉంటుందని చెప్పారు. దీంతో నెటిజన్లు ఈ అమ్మడిపై రకరకాల ట్రోల్స్ చేస్తున్నారు.అసలు జీవితంలో పెళ్లి చేసుకుంటారా? లేక అవివాహితగానే ఉండిపోతారా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## హరిహర వీరమల్లు మూవీ థియేటర్‌లో అతడు రీరిలీజ్ ట్రైలర్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే వస్తుందంటే ఎలాంటి హంగామా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారం ముందు నుండే అభిమానులు ఏర్పాట్లలో ఉంటారు. ఈ సారి మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా మహేష్ బాబు నటించిన అతడు చిత్రం విడుదల చేయబోతున్నారు. ఆగస్టు 9 సూపర్ స్టార్ బర్త్ డే కావడంతో అభిమానులకు ఈ సినిమాతో మంచి వినోదం పంచేందుకు సిద్ధమయ్యారు. అయితే చిత్ర 4%ఖ% ట్రైలర్‌ని హరిహర వీరమల్లు మూవీ ఇంటర్వెల్ సమయంలో విడుదల చేయనున్నట్టు తెలుస్తుంది. దీంతో ఇద్దరు హీరోల అభిమానులకి పసందైన వినోదం అందనుంది. కాగా, హరిహర వీరమల్లు చిత్రం జూలై 24న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న విషయం విదితమే. మరోవైపు మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తమ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ కూడా విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ గ్లింప్స్ విడుదలైతే, అభిమానుల ఆనందానికి హద్దులు ఉండవు. తొలిసారి మహేష్ బాబు పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే మూవీకి సంబంధించి రెండు షెడ్యూల్స్ పూర్తి చేశారు. త్వరలో చిత్ర బృందం కెన్యా షెడ్యూల్ ప్లాన్ చేసింది. ఈ షెడ్యూల్‌లో ప్రియాంక చోప్రా, మహేష్ బాబుతో పాటు ఇతర కీలక నటులపై సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. అయితే మహేష్ బాబు పుట్టిన రోజు సెలెబ్రేషన్లు ఈ సారి ప్రత్యేకమైన రీతిలో జరుగనున్నాయి, దానికి తోడు మైత్రీ మూవీ మేకర్స్, ఇతర సినీ ప్రొడక్షన్ హౌజెస్ కూడా తమ కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అప్‌డేట్స్ ఇవ్వనున్నాయి. దాంతో ఫ్యాన్స్ అంతా మహేష్ బాబు అభిమానులు ఆగస్ట్ 9 ఎప్పుడు వస్తుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులని పలకరించారు. ఈ చిత్రం ఓ మోస్తరు విజయం సాధించింది. ఇప్పుడు ఫ్యాన్స్ అంతా కూడా రాజమౌళి ప్రాజెక్ట్‌పైనే హోప్స్ పెట్టుకున్నారు. ఈ చిత్రంతో మహేష్ ఇమేజ్ హాలీవుడ్ స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121